నిప్పులాంటి నిజాల ప్రతిబింబం
నిలువుటద్దం

ఆ ఒక్క పని చేయండి.. 30 సెకన్లలో నిరసన ఆపేస్తాం: ఢిల్లీ వ్యాపారులతో రాహుల్ గాంధీ

విలేకరులు కావలెను...

సంచలన దినపత్రిక నిలువుటద్దం కు - తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాల వారీగా, మండలాల వారీగా పనిచేయుటకు రిపోర్టర్లు కావలెను.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 9059548848

హైదరాబాద్. | ఎడిటర్:- వై. రమ నాగరాజు | సంపుటి:-32 | సంచిక:-238 | మంగళవారం 27-10-2026

ప్రతికూల ప్రభావం లేకపోతే
తుమ్మిడిహెట్టికి ఓకే

1 మహారాష్ట్ర సీఎం సానుకూలం!

1 తుమ్మిడిహెట్టిపై తెలంగాణ, మహారాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశం

1 ప్రతికూల ప్రభావం లేకపోతే ఓకే

1 తుమ్మిడిహెట్టిపై మహారాష్ట్ర సీఎం సానుకూలం!

1 తుమ్మిడిహెట్టి ప్రాజెక్టుపై ముంబయిలో చర్చలు జరిగాయి

1 152 మీటర్ల ఎత్తుతో తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజీ నిర్మాణానికి అంగీకారం తెలపాలని సీఎం రేవంత్‌రెడ్డి మహారాష్ట్రను కోరారు

తుమ్మిడిహెట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి సంబంధించిన అంశంపై ముంబయి వేదికగా తెలంగాణ, మహారాష్ట్ర ముఖ్యమంత్రులు సమావేశం జరిగింది. తెలంగాణ నీటి అవసరాలు, వెనుకబడిన ప్రాంత అభివృద్ధి, గిరిజనుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తుతో ఆనకట్ట నిర్మాణానికి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి మహారాష్ట్రను కోరారు. తమ రాష్ట్రంపై ప్రతికూల ప్రభావం లేకపోతే తుమ్మిడిహెట్టి వద్ద ఆనకట్ట నిర్మాణానికి గతంలో కుదిరిన ఒప్పందాన్ని పునఃపరిశీలించేందుకు తమకు అభ్యంతరం లేదని, తెలంగాణ నీటి అవసరాలకు సహకరిస్తామని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ తెలిపారు. కేంద్ర జలసంఘం - మిగతా 2 లో

రాహుల్ గాంధీకి రేవంత్ రెడ్డి
ఏటీఎం కార్డులా మారారు

8 బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

8 రాహుల్ గాంధీకి తెలంగాణ ఒక ఏటీఎంగా మారిందన్న కేటీఆర్

8 హామీలు గాలికొదిలి కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తోందని విమర్శ

8 సీఎం పాలనలో స్కామ్‌లు, అవినీతి పెరిగిపోయిందని ఆరోపణ

8 2028లో కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని కేటీఆర్ ధీమా వ్యక్తం

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రాహుల్ గాంధీకి ఒక ఏటీఎంగా మారిందని, ముఖ్యమంత్రి - మిగతా 2 లో

అధికారానికి దూరమవడంతో
కాంగ్రెస్‌లో అసహనం

8 ప్రధానిపై ఖర్గే వ్యాఖ్యలు

8 తీవ్రంగా స్పందించిన రాంచందర్ రావు

8 ప్రధాని తండ్రిని ఉద్దేశించి ఖర్గే వివాదాస్పద వ్యాఖ్యలు

8 తీవ్రంగా ఖండించిన తెలంగాణ బీజేపీ చీఫ్ రాంచందర్ రావు

ప్రధాని మోదీని ఉద్దేశించి కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అంతటి సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న సీనియర్ నేత ఇంత దిగజారుడు - మిగతా 2 లో

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు శుభవార్త
త్వరలో ఫైనల్ బిల్లులు!

8 ఇందిరమ్మ ఇళ్ల పెండింగ్ బిల్లులు త్వరలో జమ

8 లబ్ధిదారులు ఆందోళన చెందవద్దన్న మంత్రి పొంగులేటి

8 రూ.40 వేల కోట్లతో 8 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యం

8 తరువాతి విడతల్లోనూ అర్హులకు ఇళ్ల కేటాయింపు

తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. నిర్మాణం పూర్తిచేసుకుని ఫైనల్ బిల్లుల కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి త్వరలోనే ఆ మొత్తాన్ని జమ చేయనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. పాలేరు నియోజకవర్గ పర్యటనలో - మిగతా 2 లో

రూ.2.12లక్షల కోట్లతో
డ్రోన్స్, గన్స్, హెలికాప్టర్స్ కొనుగోలు

8 డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ ఆమోదం

8 రక్షణ రంగానికి భారీ బూస్ట్

8 సరికొత్త హెలికాప్టర్లు, కామికాజ్ డ్రోన్ల కోసం రూ.2.12 లక్షల కోట్లు కేటాయించేందుకు కేంద్రం ఆమోదం

8 భారత సైన్యం కోసం ఇతర మానవ రహిత వైమానిక వ్యవస్థలు, నిఘా విమానాలు, సమీకృత నిఘా,దాడి వ్యవస్థలు

రక్షణ దళాల కోసం రూ.2.12 లక్షల కోట్ల విలువైన సైనిక పరికరాలు కొనుగోలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సోమవారం ఆమోదం తెలిపింది. దీనితో తేలికపాటి మల్టీ-రోల్ హెలికాప్టర్లు, - మిగతా 2 లో

విజయవాడకు
ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

8 ఘన స్వాగతం పలికిన గవర్నర్, మంత్రి లోకేశ్

8 ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం రూబీ జూబ్లీ వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరు

8 ఉపరాష్ట్రపతిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందించిన మంత్రి లోకేశ్

భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ సోమవారం ఆంధ్రప్రదేశ్ పర్యటనకు విచ్చేశారు. ఆయన ప్రత్యేక విమానంలో విజయవాడ సమీపంలోని గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు ఘనంగా స్వాగతం పలికింది. ఉపరాష్ట్రపతికి రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌తో పాటు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పుష్పగుచ్ఛం అందించి ఆత్మీయంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఎమ్మెల్యే - మిగతా 2 లో

మలేరియా వ్యాక్సిన్
ధర 40 శాతం తగ్గింపు

8 మరో 10 లక్షల మంది పిల్లలకు రక్షణ!

8 ఒక్క డోసు ధర రూ.600 లోపే

8 2027 ప్రారంభం నుంచి కొత్త ధర అమలు

8 మూడేళ్లలో 50 మిలియన్ డాలర్ల ఆదా

8 మరో 10 లక్షల మంది పిల్లలకు టీకా అవకాశం

8 నాలుగు డోసులతో మలేరియా కేసులు తగ్గే అవకాశం

8 ఆఫ్రికా దేశాల్లో వ్యాక్సిన్ పంపిణీకి ప్రాధాన్యం

అవి ఏకగ్రీవాలు కాదు.. కూటమి పార్టీలు చేసిన బలాత్కారాలు

8 ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

8 స్థానిక సంస్థల ఏకగ్రీవాలపై షర్మిల ఫైర్

8 ఈసీ, పోలీసు వ్యవస్థలను కూటమి నిర్వీర్యం చేసిందని వ్యాఖ్య

8 ఏకగ్రీవ ఫలితాలను నిలిపివేసి, విచారణ జరపాలని డిమాండ్

రాష్ట్రంలో జరిగిన స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో నమోదైన ఏకగ్రీవాలపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) - మిగతా 2 లో

తిరుపతిలో డీజీపీ, ఐజీల జాతీయ సదస్సు



8 హాజరుకానున్న మోదీ, అమిత్ షా

8 డిసెంబర్ 4 నుంచి 6 వరకు తిరుపతిలో డీజీపీ, ఐజీల సదస్సు

8 హాజరుకానున్న ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా

8 తిరుపతి ఐసర్‌లో జరగనున్న జాతీయ స్థాయి సమావేశం

8 ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్ష

దేశ అంతర్గత భద్రత, శాంతిభద్రతలకు సంబంధించిన కీలక అంశాలపై చర్చించే వార్షిక సదస్సు ఈసారి తిరుపతిలో జరగనుంది. - మిగతా 2 లో

అర్నబ్ తుపానుపై ఏపీ సర్కార్
హై అలర్ట్

1 ప్రజలకు కీలక సూచనలు

1 అర్నబ్ తుపానుపై ఆంధ్రప్రదేశ్ సర్కారు హైఅలర్ట్ ప్రకటించింది

1 క్షణక్షణం తుపాను కదలికలపై నిఘా పెట్టి ఎక్కడా ప్రాణనష్టం జరగకుండా పక్కా కార్యాచరణతో ముందుకెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు

1 ఆంధ్రప్రదేశ్ తీరం వైపు కదులుతున్న నేపథ్యంలో రెడ్ అలర్ట్ జారీ

1 తీరం దాటే సమయంలో గంటకు 140 కి.మీ. వేగంతో పెనుగాలులు

1 తుపాను తీవ్రతను స్పష్టం చేసిన ఇస్రో శాటిలైట్ చిత్రాలు

అర్నబ్ తుపానుపై ఆంధ్రప్రదేశ్ సర్కారు హైఅలర్ట్ ప్రకటించింది. క్షణక్షణం తుపాను కదలికలపై నిఘా పెట్టి ఎక్కడా ప్రాణనష్టం జరగకుండా పక్కా కార్యాచరణతో ముందుకెళ్లాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. తుపాను ప్రభావం, వర్షాలు, గాలులు, వరద ప్రవాహాల తీవ్రతను అంచనా వేస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని స్పష్టం చేశారు. తీర ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తూ, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. అర్నబ్ తుపాను ప్రభావం పై ముఖ్యమంత్రి చంద్రబాబు, వివిధ శాఖల మంత్రులు వరుస సమీక్షలు చేపట్టి, అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. తుపాను ముప్పును ఎదుర్కొనేందుకు ముందస్తు సన్నద్ధతే కీలకమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. గతంలో వచ్చిన తుపాన్ల సమాచారాన్ని విశ్లేషించి, ప్రస్తుత పరిస్థితులతో పోల్చుతూ ప్రమాద తీవ్రతను అంచనా వేయాలని సూచించారు. రైతులకు, ప్రజలకు ఎప్పటికప్పుడు హెచ్చరికలు జారీ చేయాలని, - మిగతా 2 లో

సంపాదకీయం

స్థలకాలాల సందిగ్ధంలో...

స్థలకాలాలను మనిషి శాసిస్తాడా లేక స్థలకాలాలే మనిషిని శాసిస్తాయా అని అడిగితే ఠక్కున సమాధానం చెప్పడం కష్టం. ఎందుకంటే, సాధారణంగా ఆ అనుశాసనం భార్యా భర్తల సంబంధంలా పరస్పరమవుతుంది; మనిషి స్థలకాలాలను శాసిస్తున్నట్టు కనిపి స్తూనే, స్థలకాలాల శాసనానికి లొంగిపోతూ ఉంటాడు. ఈ క్షణాన ప్రపంచవ్యాప్తంగా అనేక రంగాలలో అదే జరుగుతోంది. ఇంటర్నెట్ వంటి అత్యాధునిక సాంకేతిక సంపత్తి అందుబాటులోకి వచ్చి స్థలకాలాలతో మనిషి సంబంధంలో అనూహ్యమైన వేగమూ, అనేకమైన మార్పులూ తెచ్చి అతణ్ణి అరచేతి బొమ్మలా ఆడిస్తోంది. తను కనిపెట్టిన సాంకేతికత చేతిలో ఒక్కోసారి తనే చిత్తవుతూ మనిషి కళ్ళు తేలేయవలసివస్తోంది. ఎంతమంది గమనించారో కానీ, ఈ అత్యాధునిక సాంకేతికత పుణ్యమా అని కవి, రచయితలతో సహా ఏదో ఒక రచనారంగానికి చెందిన బుద్ధిజీవులందరూ ఈరోజున స్థలకాలసంబంధమైన ఒక సమస్యను ఎదుర్కొంటున్నారు. ఒక రచన ఆక్రమించుకునే జాగాను ఇక్కడ స్థలమనుకుంటే, ఆ రచన పాఠకులు, లేదా శ్రోతలముందుకు రావడానికి పట్టే సమయాన్ని కాలమనుకుందాం. లిపీ, లేఖనం అభివృద్ధి చెందని మౌఖిక సంప్ర దాయపు రోజుల్లో కవీ లేదా కథకుడూ-- శ్రోతలూ ఎదురెదురుగా ఉండేవారు కనుక స్థల కాలసంబంధమైన అంతరాలు ఉండేవికావు. లేఖన సంప్రదాయం వచ్చి, తాళపత్రాల దశను కూడా దాటి కాగితం మీద రాయడమూ, ముద్రించడమూ, ఆపైన పత్రికలూ వచ్చాక కాగితం మీద ఆ రచన ఆక్రమించుకునే నిడివి రూపంలో స్థలమూ, పాఠకులకది చేరే వ్యవధి రూపంలో కాలమూ ప్రముఖంగా అడుగుపెట్టాయి. ఇలాంటి లేఖనసంప్రదాయం తాళపత్రాలతో మొదలుపెట్టి, వందల సంవత్సరాల పాటు కొనసాగిన తర్వాత మళ్ళీ మనం స్థలకాల అంతరాలకు అవకాశం లేని వెనకటి మౌఖిక సంప్రదాయపు రోజులకు చేరుకున్నాం! ఎలాగంటే, ఆ సంప్రదాయంలో కవులూ, కథకులూ తమ రచనను శ్రోతలకు తక్షణమే అందించినట్టుగా ఈరోజున ఇంట ర్నెట్ ఆధారిత సామాజిక మాధ్యమాల్లో రచయితలు తమ రచనలను పాఠకులకు తక్షణమే అందించగలుగుతున్నారు; దానికి తోడు, లేఖన, ముద్రణానుభవాలకుభిన్నంగా ఈ మాధ్యమాల్లో స్థలపరిమితులు కూడా పూర్తిగా మాయమవుతున్నాయి. ఈవిధంగా రచనాకాలచక్రం చిత్రంగా తిరిగి బయలు దేరినచోటికే వచ్చింది! మారిన ఈ పరిస్థితికి అనుగుణంగా తాము మారి, తమ రచనలను ఎలా మలచు కోవాలన్నదే ఈ రోజున ఎంతోమంది రచయితలు అప్రకటితంగా ఎదుర్కొంటున్న సమస్య. ఉదాహరణకే చూడండి, ఆయా రచనాప్రక్రియల్లో చేయి తిరిగినవారిలో అనేకులు నిన్నటివరకూ దిన, వార, మాస పత్రికలు నిర్దేశించిన స్థలకాలపరిమితులకూ, ప్రమాణాలకూ లోబడి రాయడానికి అలవాటుపడినవాళ్ళు; అలాగే తమ రచన పాఠకు లకు చేరేందుకు పట్టే వ్యవధికీ మానసికంగా సిద్ధమై ఉండేవారు. నేరుగా పుస్తకరూపంలో తమ రచనల్ని ముద్రించుకునేవారూ దాదాపు ఈ కోవలోకే వస్తారు.కానీ ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల వ్యాప్తితో స్థలకాలపరిమితులే కాక, ప్రమాణాలను నిర్దేశించుకుని పరిష్కరణ బాధ్యత వహించే సంపాదకవర్గం కూడా మటుమాయమై ప్రతి రచయితా, కవీ, కథకుడూ తన 'గోడ'కు తనే యజమానిగా, సంపాదకుడిగా అదనపు బాధ్యతలను మోయవలసివస్తోంది. రచన చేయడానికే తప్ప పాఠకులకు దానిని చేర్చడానికి పట్టే వ్యవధి క్షణాలకు కుదించుకుపోవడం ఒక సానుకూల పరిణామనుకున్నా, స్థలపరి మితులు మాయమైపోయిన స్థితిలో పాఠకుల సహనమే కొలమానంగా పరిమితులను నిర్ణయించుకోవలసిన బాధ్యతా రచనాకారులపైనే పడుతోంది. అంతేకాదు, పత్రికలవంటి మాధ్యమాలు నిర్దేశించిన చట్రంనుంచి రచనలు తప్పుకుని వస్తురూపాలూ, అభివ్యక్తుల పరంగా కొత్తరూపాలు ధరించడమూ జరుగుతోంది.

విజయవాడకు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్

మొదటిపేజీ తరువాయి - యార్లగడ్డ వెంకట్రావు, పలువురు ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. అనంతరం మంత్రి నారా లోకేశ్ ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌ను శాలువాతో సత్కరించి, రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఒక ప్రత్యేక జ్ఞాపికను బహూకరించారు.విజయవాడలోని అంబేద్కర్ కళావేదికలో జరగనున్న డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం 40వ వార్షికోత్సవ (రూబీ జూబ్లీ) వేడుకల్లో ఉపరాష్ట్రపతి ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఈ కార్యక్రమం ముగిసిన అనంతరం ఆయన మధ్యాహ్నం తిరుపతికి బయలుదేరి వెళ్లనున్నారు.

తిరుపతిలో డీజీపీ, ఐజీల జాతీయ సదస్సు

మొదటిపేజీ తరువాయి - దేశంలోని అన్ని రాష్ట్రాల డీజీపీలు, ఐజీలతో పాటు కేంద్ర పోలీస్ సంస్థల అధిపతులు పాల్గొనే ఈ జాతీయ స్థాయి సమావేశానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరుకానున్నారు. డిసెంబర్ 4 నుంచి 6వ తేదీ వరకు మూడు రోజుల పాటు తిరుపతిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ప్రాంగణంలో ఈ సదస్సు జరగనుంది.ఈ ఉన్నతస్థాయి సమావేశం నిర్వహణకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా సోమవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) జి. సాయిప్రసాద్ సంబంధిత శాఖల అధికారులతో ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధాని, కేంద్ర హోంమంత్రి సహా దేశంలోని పోలీసు ఉన్నతాధికారులందరూ హాజరవుతున్నందున, భద్రత, వసతి, రవాణా తదితర అంశాల్లో ఎక్కడా ఎలాంటి లోటుపాట్లకు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని సీఎస్ అధికారులను ఆదేశించారు. ప్రతి శాఖ తమకు కేటాయించిన బాధ్యతలను సమన్వయంతో పూర్తి చేయాలని దిశానిర్దేశం చేశారు.ఈ సమీక్షా సమావేశంలో హోం శాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజిత్, అదనపు డీజీపీ మధుసూదన్ రెడ్డి, జీఏడీ ముఖ్య కార్యదర్శి జె. శ్యామల రావు, ఐపీఎస్ అధికారి కాంతి రాణా టాటా, ఎస్ఐబీ డిప్యూటీ డైరెక్టర్ అంబిక తదితరులు పాల్గొన్నారు. అలాగే, తిరుపతి కలెక్టర్ డా. వెంకటేశ్వర్, ఎస్పీతో పాటు ఇతర అధికారులు వర్చువల్ విధానంలో పాలుపంచుకున్నారు.

రాహుల్ గాంధీకి రేవంత్ రెడ్డి ఏటీఎం కార్డులా మారారు

మొదటిపేజీ తరువాయి - రేవంత్ రెడ్డి ఏటీఎం కార్డులా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో వరుస కుంభకోణాలు, అవినీతి జరుగుతున్నా రాహుల్ గాంధీ మౌనంగా ఉండటానికి కారణం.. ఇక్కడి నుంచి ఆయనకు ముడుపులు అందుతుండటమేనని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఖైరతాబాద్ నియోజకవర్గానికి చెందిన మైనారిటీ నాయకుడు జిబ్రాన్ షరీఫ్, తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేటీఆర్ మాట్లాడారు.దేశమంతా తిరుగుతూ 'ఛాత్రోంకీ గూంజ్' అంటూ ఉపన్యాసాలిచ్చే రాహుల్ గాంధీకి తెలంగాణలో అడుగుపెట్టే ధైర్యం లేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు 420 హామీలిచ్చి, వెయ్యి రోజులు గడుస్తున్నా వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. "రాహుల్ గాంధీ అడ్రస్ లేకుండా పోయారు. తెలంగాణలో ఏం జరుగుతుందో ఆయనకు పట్టడం లేదు. ఎందుకంటే ఆయనకు అందాల్సినవి అందుతున్నాయి. అందుకే ఇక్కడి స్కామ్‌లపై, ప్రభుత్వ వైఫల్యాలపై నోరు మెదపడం లేదు" అని కేటీఆర్ ఆరోపించారు.ఎన్నికలకు ముందు హైదరాబాద్‌లోని అశోక్‌నగర్‌లో టీ స్టాల్ వద్ద కూర్చొని నిరుద్యోగ యువతకు ఉద్యోగాల గురించి భరోసా ఇచ్చిన రాహుల్ గాంధీ, ఇప్పుడు వారిని పూర్తిగా విస్మరించారని అన్నారు. మైనారిటీల కోసం ప్రత్యేక డిక్లరేషన్ ప్రకటించి, సంక్షేమానికి రూ.4,000 కోట్లు కేటాయిస్తామన్న హామీని గాలికొదిలేశారని విమర్శించారు. ఆసరా పెన్షన్‌ను రూ.4,000కు పెంచుతామని, రైతులకు ఎకరానికి రూ.15,000 ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి, ఇప్పుడు మాట తప్పారని మండిపడ్డారు.ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే సమాధానం చెప్పాల్సింది పోయి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిట్లతో, అక్రమ కేసులతో బెదిరిస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి పాలనలో వరుస కుంభకోణాలు వెలుగులోకి వస్తున్నాయని, ముఖ్యంగా ఆయన కుటుంబ సభ్యులకు సంబంధించిన భూ వ్యవహారాలు అనుమానాస్పదంగా ఉన్నాయని అన్నారు. "సుమారు రూ.200 కోట్ల విలువైన ఐదు ఎకరాల భూమిని కేవలం రూ.7 కోట్లకే తన తమ్ముడికి కట్టబెట్టారు. అమెరికాలో ఉంటున్న మరో సోదరుడికి సంబంధించిన రూ.1,000 కోట్ల డీల్‌పై కూడా అనేక అనుమానాలు ఉన్నాయి. వీటిపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు వెల్లడించాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు.ఢిల్లీలో బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య మతపరమైన విభజనలు సృష్టిస్తుంటే, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను దోచుకుంటుందని కేటీఆర్ అన్నారు. దేశంలో ప్రధాని మోదీని ఎదుర్కొనే సత్తా కాంగ్రెస్‌కు లేదని, తెలంగాణ ప్రయోజనాలను కాపాడే ఏకైక శక్తి బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని తెలిపారు. "ఇంకో ఏడాదిన్నరలో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం. 2028లో కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారు. తెలంగాణను తిరిగి దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దుతాం" అని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

అధికారానికి దూరమవడంతో కాంగ్రెస్‌లో అసహనం

మొదటిపేజీ తరువాయి -

భాష మాట్లాడటం అత్యంత విచారకరమని అన్నారు.హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన రాంచందర్ రావు... గత పన్నెండున్నర ఏళ్లుగా అధికారానికి దూరంగా ఉండటంతో కాంగ్రెస్ నేతల్లో తీవ్రమైన అసహనం కనిపిస్తోందని విమర్శించారు. ఆ నిరాశా నిస్పృహల నుంచే మోదీ తండ్రిని కూడా నిందిస్తూ ఖర్గే వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. ఖర్గే మాట్లాడిన సభలో వేదికపై ఉన్న నేతల కంటే కింద ఉన్న ప్రేక్షకులు చాలా తక్కువగా ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు.బీహార్‌లోని పాట్నాలో నిన్న జరిగిన ఓ కార్యక్రమంలో మల్లికార్జున ఖర్గే ప్రసంగిస్తుండగా... ఓ వ్యక్తి మోదీ ఓడిపోరంటూ నినాదాలు చేశారు. దీనికి స్పందించిన ఖర్గే.. 'మోదీ కా బాప్ భీ జాయేగా' (మోదీ అబ్బ కూడా దిగిపోవాల్సిందే) అంటూ వ్యాఖ్యానించారు.ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం రేపాయి. కేంద్ర హోం మంత్రి అమిత్ షా సహా పలువురు బీజేపీ నేతలు ఖర్గే వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై పాట్నాలోని పోలీస్ స్టేషన్‌లో బీజేపీ నేతలు ఫిర్యాదు కూడా చేశారు. దీంతో ఈ వివాదం మరింత ముదిరింది.

అర్నబ్ తుపానుపై ఆంధ్రప్రదేశ్ సర్కార్ హైఅలర్ట్

మొదటిపేజీ తరువాయి - తీర ప్రాంత ప్రజలను తుపాను షెల్టర్లకు తరలించే ప్రక్రియను పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సమీక్షకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఆర్టీజీఎస్, విపత్తు నిర్వహణ శాఖల అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు, పోలీసు అధికారులు వర్చువల్‌గా హాజరయ్యారు.తుపాను కదలికలు, తీరం దాటే అంచనాలపై హోంమంత్రి అనిత వివరాలు వెల్లడించారు. అర్ధరాత్రికి తుపాను తీవ్రంగా, రేపటికి అతి తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని తెలిపారు. ఎల్లుండి ఉదయం బాపట్ల-విశాఖ మధ్య తీరం దాటే అవకాశముందని, గంటకు 115 నుంచి 125 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచవచ్చని వివరించారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు బయటకు రావొద్దని సూచించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచామని, అధికారిక సమాచారాన్ని మాత్రమే అనుసరించాలని స్పష్టం చేశారు. తుపాను కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడితే పునరుద్ధరణకు వెంటనే చర్యలు చేపట్టాలని ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. అవసరమైన సిబ్బందిని, పరికరాలను సిద్ధంగా ఉంచాలని, విద్యుత్ సరఫరా నిలిపివేయాల్సి వస్తే వినియోగదారులకు ముందుగానే సమాచారం అందించాలని సూచించారు.సాగునీటి ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, నదులు, కాలువల వద్ద నీటి మట్టాలు, ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లోలను నిరంతరం పర్యవేక్షించాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశించారు. వరద ముప్పున్న ప్రాంతాలను గుర్తించి ప్రజలను అప్రమత్తం చేయాలని, నీటి ప్రవాహానికి అడ్డంకులు తొలగించాలని సూచించారు. ఎన్టీఆర్ జిల్లాలోని బుడమేరు కాలువ, ఏలేరు రిజర్వాయర్ పరివాహక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పనులకు ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ పద్ధతుల్లో పనులు కొనసాగిస్తూ, 2027 మార్చి నాటికి పూర్తి చేసే లక్ష్యంతో ముందుకెళ్లాలని స్పష్టం చేశారు. రహదారులపై చెట్లు కూలినా, రాకపోకలకు అంతరాయం కలిగినా వెంటనే స్పందించేలా యంత్రాంగాన్ని సిద్ధం చేయాలని ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆదేశించారు. ప్రమాదకర వంతెనలు, కల్వర్టుల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేయాలని, అవసరాన్ని బట్టి ట్రాఫిక్‌ను నియంత్రించాలని సూచించారు. ఇంజినీరింగ్ సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని, కలెక్టర్లు, పోలీసులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు. సంబంధిత అధికారులు విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.పంట నష్టాన్ని తగ్గించేందుకు రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సూచించారు. వాతావరణం అనుకూలించినప్పుడు కోతకు సిద్ధంగా ఉన్న వరి, పత్తి, మొక్కజొన్న, వేరుశనగ, మినుము, పెసర, కంది పంటలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలిపారు. ధాన్యం, ఇతర వ్యవసాయ ఉత్పత్తులపై టార్పాలిన్లు కప్పాలని, పొలాల్లో నీరు నిల్వ ఉండకుండా మురుగు కాలువలను శుభ్రం చేయాలని ఆదేశించారు. వర్షాలు పడే సమయంలో యూరియా, పైపాటుగా వేసే ఎరువుల వినియోగాన్ని వాయిదా వేయాలని స్పష్టం చేశారు. ఉద్యాన పంటలకు నష్టం కలగకుండా అరటి, బొప్పాయి మొక్కలకు ఆసరా ఏర్పాటు చేయాలని, పందిరి పంటల నిర్మాణాలను బలోపేతం చేయాలని అచ్చెన్నాయుడు సూచించారు. పశువులు, కోళ్లు ఉండే షెడ్లలోకి నీరు చేరకుండా చూడాలని, ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, మోటార్లు, డ్రిప్ పరికరాలను సురక్షిత ప్రాంతాల్లో ఉంచాలని తెలిపారు. తుపాను తర్వాత పంటలకు తెగుళ్లు, వ్యాధులు సోకకుండా వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు.తుపాను వేళ ప్రజలు విద్యుత్ స్తంభాలు, తెగిపడిన తీగలు, చెట్లు, హోర్డింగులు, బలహీనమైన భవనాలకు దూరంగా ఉండాలని అధికారులు సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో నివసించేవారు అధికారుల సూచనల మేరకు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకుండా ఉండటంతో పాటు ఇప్పటికే సముద్రంలో ఉన్న బోట్లు సురక్షిత తీరానికి చేరుకోవాలని హెచ్చరించారు. తుపాను అనంతరం పంటలు, పశువులు, వ్యవసాయ పరికరాలకు జరిగిన నష్టాన్ని నమోదు చేసి సంబంధిత అధికారులకు తెలియజేయాలని, బీమా క్లెయిమ్‌లకు అవసరమైన ఆధారాలను భద్రపరచుకోవాలని సూచించారు. తాగునీటిని కాచి చల్లార్చి తీసుకోవాలని, అన్ని వేళలా ప్రాణ రక్షణకే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.

అవి ఏకగ్రీవాలు కాదు.. కూటమి పార్టీలు చేసిన బలాత్కారాలు

మొదటిపేజీ తరువాయి - అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఇవి ప్రజల ఆమోదంతో జరిగిన ఏకగ్రీవాలు కావని, అధికార మదంతో కూటమి పార్టీలు చేసిన బలాత్కారాలని ఆమె ఆరోపించారు. ఈ మేరకు సోమవారం ఆమె సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేశారు. అధికార కూటమి అరాచకాలకు ఈ ఏకగ్రీవాలు నిదర్శనమని, ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని తీవ్రంగా విమర్శించారు.షర్మిల తన ప్రకటనలో, "రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను 'కూటమి కమిషన్'గా మార్చారు. నడిరోడ్డుపై రాజ్యాంగాన్ని ఖూనీ చేసి, పోలీసు వ్యవస్థను బానిసగా మార్చి, ప్రతిపక్ష అభ్యర్థుల పత్రాలు చించివేసి, వారిని భయభ్రాంతులకు గురిచేశారు. రక్తపాతంతో ప్రజాస్వామ్యాన్ని కాలరాసిన ఘనత కూటమి పార్టీలది" అని ఘాటుగా వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో 16 మున్సిపాలిటీలు, 639 వార్డులు, 4 జెడ్పీటీసీలు, 32 ఎంపీటీసీ స్థానాల్లో జరిగినవి ఏకగ్రీవాలు కాదని, కూటమి సృష్టించిన భయోత్పాతానికి నిదర్శనాలని ఆమె అన్నారు. ఇది ప్రభంజనం కాదని, కూటమి రాజకీయ నిస్తేజమని అభివర్ణించారు.గత వైసీపీ ప్రభుత్వంతో పోలుస్తూ షర్మిల, కూటమి ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. "ఆనాడు వైసీపీ చేసిందని నేడు మీరు చేస్తారా? వాళ్లు గడ్డి తిన్నారని, మీరు అదే తింటారా? కూటమి ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం లేదా? బలవంతపు ఏకగ్రీవాల పేరుతో ఈ విచక్షణా రాహిత్యం ఎందుకు?" అని ఆమె ప్రభుత్వాన్ని నిలదీశారు.ఈ బలవంతపు ఏకగ్రీవాలపై రాష్ట్ర ఎన్నికల సంఘం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన షర్మిల డిమాండ్ చేశారు. ఏకగ్రీవాల ఫలితాలను నిలిపివేసి, పూర్తిస్థాయిలో విచారణ జరపాలని కోరారు. ఈ విషయంలో ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా వ్యవహరించి ప్రజల హక్కులను కాపాడాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

రూ.2.12లక్షల కోట్లతో డ్రోన్స్, గన్స్, హెలికాప్టర్స్ కొనుగోలు

మొదటిపేజీ తరువాయి - లాంగ్-రేంజ్ కామికాజ్ డ్రోన్లు సహా సైనిక ప్లాట్‌ఫారమ్‌లు, ఆయుధాలు కొనుగోలు చేసేందుకు వీలవుతుంది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన డీఏసీ (డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్) ఈ కొనుగోలు ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది.రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకారం, భారత సైన్యం కోసం హై మొబిలిటీ వాహనాలు, సెల్ఫ్-ప్రొపెల్డ్ ట్రాక్డ్‌గన్ సిస్టమ్, తేలికపాటి మల్టీ-రోల్ హెలికాప్టర్లు, స్వల్ప శ్రేణి వాయు రక్షణ వ్యవస్థ, కౌంటర్ అన్‌మ్యాన్డ్ ఏరియల్ సిస్టమ్ (సీ-యూఏఎస్) కొనుగోలుకు ఆమోదం లభించింది. అలాగే భారత సైన్యం కోసం ఇతర మానవ రహిత వైమానిక వ్యవస్థలు, నిఘా విమానాలు, సమీకృత నిఘా, దాడి వ్యవస్థలు, లాంగ్-రేంజ్ కామికాజీ డ్రోన్ వ్యవస్థలు కొనుగోలుకు డీఏసీ ఆమోదం తెలిపింది. మరోవైపు భారత నౌకాదళం కోసం యాక్టివ్ ఆఫ్‌బోర్డ్ డెకాయ్ సిస్టమ్ ఇతర ప్రధాన నౌకాదళ ప్లాట్‌ఫారమ్‌ల కొనుగోలుకు కూడా ఆమోదం లభించింది. అలాగే భారత వైమానిక దళం కోసం హెలికాప్టర్లు, వాయు రక్షణ వ్యవస్థలు, రాడార్ల సేకరణకు డీఏసీ ఆమోదం తెలిపి ంది. కాగా, ఈ రక్షణ పరికరాల్లో దాదాపు 82 శాతం భారత పరిశ్రమల నుంచే కొనుగోలు చేయనున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు శుభవార్త.. త్వరలో ఫైనల్ బిల్లులు!

మొదటిపేజీ తరువాయి - భాగంగా ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. ఇల్లు పూర్తయినా ఫైనల్ బిల్లు ఇంకా రాలేదని లబ్ధిదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు.రాష్ట్రంలోని నిరుపేదలకు పక్కా గృహాలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 8 లక్షల ఇళ్లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల చొప్పున, మొత్తం రూ.40 వేల కోట్ల భారీ బడ్జెట్‌ను ప్రభుత్వం కేటాయించిందని పేర్కొన్నారు.మొదటి విడతలో ఇళ్లు మంజూరు కాని అర్హులైన పేదలు నిరాశ చెందవద్దని మంత్రి పొంగులేటి సూచించారు. ప్రభుత్వం దశలవారీగా ఈ పథకాన్ని అమలు చేస్తుందని, మూడు, నాలుగో విడతల్లో కూడా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మంత్రి ప్రకటనతో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుని, తుది చెల్లింపుల కోసం ఎదురుచూస్తున్న వేలాది పేద కుటుంబాల్లో ఆశలు చిగురించాయి. త్వరలోనే తమ ఖాతాల్లోకి డబ్బులు జమ అవుతాయన్న నమ్మకం వారిలో వ్యక్తమవుతోంది.

మలేరియా వ్యాక్సిన్ ధర 40 శాతం తగ్గింపు

మొదటిపేజీ తరువాయి - మలేరియా మహమ్మారి నుంచి చిన్నారులను రక్షించేందుకు భారత్ బయోటెక్ కీలక ముందడుగు వేసింది. అంతర్జాతీయ సంస్థలు 'గవి', 'యునిసెఫ్'తో కలిసి మలేరియా వ్యాక్సిన్ ధరను దాదాపు 40 శాతం తగ్గించేందుకు ఒప్పందం కుదుర్చుకుంది. దీంతో ప్రస్తుతం ఒక్క డోసుకు 9.30 యూరోలుగా ఉన్న ధర 5.50 యూరోలకు తగ్గనుంది. భారత కరెన్సీలో ఇది సుమారు రూ.600 లోపే ఉంటుంది. ఈ తగ్గింపు 2027 ప్రారంభం నుంచి అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. ఈ నిర్ణయంతో 2027-2029 మధ్య చిన్నారుల టీకా కార్యక్రమాలకు దాదాపు 50 మిలియన్ డాలర్లు ఆదా కానున్నాయి. ఈ నిధులతో మరో 10 లక్షల మంది పిల్లలకు మలేరియా వ్యాక్సిన్ అందించవచ్చని అంచనా. భారత్ బయోటెక్ ఈ వ్యాక్సిన్‌ను 'మాస్కివాక్' పేరుతో తయారు చేస్తోంది. దీని అసలు పేరు ఆర్‌టీఎస్, ఎస్/ఏఎస్01. జీఎస్‌కే, పాత్ సంస్థలు, వాటి భాగస్వాములు అభివృద్ధి చేసిన ఈ వ్యాక్సిన్‌ను 2021లో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) చిన్నారుల్లో మలేరియా నివారణ కోసం విస్తృత వినియోగానికి సిఫారసు చేసింది. ప్రస్తుతం దీని తయారీ బాధ్యతలను జీఎస్‌కే నుంచి భారత్ బయోటెక్‌కు బదిలీ చేసే ప్రక్రియ కొనసాగుతోంది. ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచి, మరిన్ని దేశాలకు వ్యాక్సిన్ అందుబాటులోకి తీసుకురావడం దీని ప్రధాన లక్ష్యం.ఈ వ్యాక్సిన్‌ను నాలుగు డోసుల కోర్సుగా ఇస్తారు. మలేరియా వ్యాప్తి కాలానుగుణంగా ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో సరైన సమయంలో నాలుగు డోసులు తీసుకుంటే మలేరియా కేసులు సుమారు 75 శాతం తగ్గే అవకాశం ఉందని యునిసెఫ్ తెలిపింది. అయితే, ఈ వ్యాక్సిన్ పూర్తిస్థాయి రక్షణ ఇవ్వదు. దోమతెరలు వాడటం, దోమల నియంత్రణ చర్యలు చేపట్టడం, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించడం కూడా అవసరం.ప్రపంచవ్యాప్తంగా 2024లో సుమారు 28.2 కోట్ల మలేరియా కేసులు నమోదయ్యాయి. ఈ వ్యాధితో 6.10 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో అత్యధిక మరణాలు ఆఫ్రికాలోనే సంభవించాయి. ఆ ప్రాంతంలో ఐదేళ్లలోపు చిన్నారులే ఎక్కువగా మృత్యువాత పడుతున్నారు. ప్రస్తుతం 25 ఆఫ్రికా దేశాల్లో సాధారణ టీకా కార్యక్రమాల్లో మలేరియా వ్యాక్సిన్‌ను చేర్చారు. యునిసెఫ్ ఇప్పటివరకు 7.4 కోట్లకు పైగా డోసులను సేకరించి పంపిణీ చేసింది.

ప్రతికూల ప్రభావం లేకపోతే తుమ్మిడిహెట్టికి ఓకే

మొదటిపేజీ తరువాయి - అధ్యయనంతో పాటు రెండు రాష్ట్రాల అధికారులతో కూడిన కమిటీ అన్ని అంశాలను పరిశీలించాలని ప్రతిపాదించారు. ముంపు, ప్రభావిత ప్రాంతానికి సంబంధించి ప్రత్యామ్నాయాలను కూడా అధ్యయనం చేయాలని సూచించారు.తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తుతో ఆనకట్ట నిర్మాణానికి సంబంధించిన అంశాలపై ముంబైలోని సహ్యాద్రి స్టేట్ గెస్ట్ హౌస్ వేదికగా మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌తో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ బృందం సమావేశమైంది. రాష్ట్ర నీటిపారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావు, రెండు రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.తుమ్మిడిహెట్టి ఆనకట్ట ఎత్తు పెంపు అంశంపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్?తో చర్చలు చాలా ఫలవంతంగా ముగిశాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం అనంతరం ఎక్స్ వేదికగా స్పందించిన రేవంత్ రెడ్డి తమ ప్రతిపాదనను పెద్ద హృదయంతో పరిశీలించారని ఫడణవీస్?కు కృతజ్ఞతలు చెప్పారు. సాంకేతిక అంశాలతో పాటు ముంపు అంశాలపై అధ్యయనం చేసేందుకు అధికారుల కమిటీ ఏర్పాటు చేసేందుకు ఇరువైపులా అంగీకారం కుదిరిందని అన్నారు. మహారాష్ట్ర, అక్కడి ప్రజల ప్రయోజనాలను పరిగణలోకి తీసుకుంటూనే జాతీయ దృక్పథంతో ఆదిలాబాద్ జిల్లా ప్రజలు, ప్రత్యేకించి గిరిజనుల జీవితాలను మార్చేందుకు తన వంతు సహకరిస్తానని ఫడణవీస్ హామీ ఇచ్చినట్లు రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రతిపాదనలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రజెంటేషన్ ఇచ్చారని తెలిపారు.రాష్ట్ర ప్రతిపాదనపై మహారాష్ట్ర సీఎం సానుకూలంగా స్పందించినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటించింది. సమావేశం ప్రారంభంలో ప్రజెంటేషన్ ఇచ్చిన మంత్రి ఉత్తమ్ తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు ప్రాధాన్యాన్ని వివరించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చరిత్ర, సంస్కృతి, గిరిజనుల జీవన పరిస్థితులు, ఆర్థిక వెనుకబాటుతనాన్ని ప్రస్తావించిన ఆయన సుసంపన్నమైన చరిత్ర, సాంస్కృతిక వారసత్వం ఉన్నప్పటికీ అభివృద్ధిలో వెనుకబడిపోయిందని తెలిపారు. గిరిజనులు, ఆదివాసీలకు అభివృద్ధి ఫలాలు అందలేదన్నారు. ఆర్థిక అవకాశాలు లేకపోవడం, వెనుకబాటుతనం కారణంగా గతంలో నక్సలిజం వంటి సమస్యలు తలెత్తిన పరిస్థితులను పేర్కొన్నారు.ఆదిలాబాద్ ప్రాంతానికి సాగునీరు అందించేందుకు 1975 అక్టోబర్ 6న అప్పటి ముఖ్యమంత్రులు జలగం వెంగళరావు, ఎస్బీ చవాన్ మధ్య కుదిరిన ఒప్పందం నుంచి వివిధ దశల్లో ప్రయత్నాలు సాగుతున్నాయని అన్నారు. ఐదు దశాబ్దాలుగా అనేక ప్రతిపాదనలు, చర్చలు జరిగినప్పటికీ ఆశించిన పురోగతి లేదని తెలిపారు. 2016లో తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తును 148 మీటర్లుగా నిర్ణయిస్తూ ఒప్పందం కుదిరిందన్న ఆయన ఆ ఎత్తుతో నిర్మిస్తే తెలంగాణ ప్రాంత తాగు, సాగునీటి అవసరాలు పూర్తిస్థాయిలో తీరవని వివరించారు.ప్రాజెక్టు నిర్వహణ వ్యయం



కూడా ముఖ్యమైన అంశమని, గ్రావిటీ ద్వారా నీటిని తరలించే అవకాశాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తుతో ఆనకట్ట నిర్మించడమే అత్యంత ప్రయోజనకరమని వివరించారు. సాంకేతిక, నిర్వహణ, ఆర్థిక అంశాల పరంగా ఈ ప్రతిపాదనకు ఉన్న ప్రాధాన్యాన్ని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. బ్యారేజీ నిర్మాణంతో మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే వ్యవసాయ భూములకు పరిహారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అక్కడ అమల్లో ఉన్న భూసేకరణ నిబంధనలు, ఆ రాష్ట్ర పరిహార విధానం ప్రకారం రైతులకు పరిహారం చెల్లిస్తామని తెలిపారు.తెలంగాణ-మహారాష్ట్ర మధ్య ఉన్న చారిత్రక, సాంస్కృతిక సంబంధాలను గుర్తుచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్వ హైదరాబాద్ సంస్థానంతో రెండు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలకు ఉన్న చారిత్రక అనుబంధాన్ని ప్రస్తావించారు. వెనుకబడిన అటవీ ప్రాంతమైన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని గిరిజనులు, ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను పేర్కొన్నారు. కుమురం భీం సాగించిన జల్, జంగిల్, జమీన్ పోరాట కాలం నుంచి ఆ ప్రాంత ప్రజలు సాగు, తాగునీటి సదుపాయాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు.దశాబ్దాలుగా వారి ఆకాంక్షలు నెరవేరలేదన్న రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ గిరిజనులు, ఆదివాసీల జీవితాల్లో వెలుగులు నింపాల్సిన అవసరం ఉందని అన్నారు. వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు రెండు రాష్ట్రాలు కలిసికట్టుగా ముందుకు వెళ్లాలని కోరారు. ఆదిలాబాద్‌లో ప్రతిపాదిత రక్షణ, పౌర విమానాశ్రయ సదుపాయం అందుబాటులోకి వస్తే ఉమ్మడి జిల్లా అభివృద్ధికి ఊతమిస్తుందని మహారాష్ట్రలోని సరిహద్దు ప్రాంతాలకూ ప్రయోజనం కలుగుతుందని వివరించారు. తుమ్మిడిహెట్టి బ్యారేజీ కేవలం సాగునీటి ప్రాజెక్టు మాత్రమే కాదన్నా సీఎం రెండు రాష్ట్రాలను భౌతికంగా అనుసంధానించే వారధిగా కూడా నిలుస్తుందని తెలిపారు. వెనుకబడిన ప్రాంత అభివృద్ధి, గిరిజనుల సంక్షేమానికి రెండు రాష్ట్రాల సహకారం అవసరమన్న ఆయన పరస్పర ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని తుమ్మిడిహెట్టి బ్యారేజీ నిర్మాణానికి సహకరించాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు.రాష్ట్ర ప్రతిపాదనపై సానుకూలంగా స్పందించిన దేవేంద్ర ఫడణవీస్ తెలంగాణతో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని గుర్తుచేశారు. సరిహద్దులోని ఆదిలాబాద్ ప్రాంతంతో ప్రత్యేక అనుబంధం ఉందని తన అమ్మమ్మ తెలుగు మాట్లాడతారని ప్రస్తావించారు. తుమ్మిడిహెట్టి ఆనకట్ట ఎత్తు పెంచాలన్న తెలంగాణ అభ్యర్థనను మరోమారు పరిశీలించేందుకు సిద్ధంగా ఉన్నామని మహారాష్ట్ర సీఎం తెలిపారు. అయితే, తుది నిర్ణయానికి వచ్చే ముందు పలు అంశాలపై అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని సాంకేతిక, పర్యావరణ, పరిపాలనాపరమైన అంశాలను పరిశీలించాలని స్పష్టం చేశారు.మహారాష్ట్రకు, తమ ప్రజలకు ఎలాంటి ప్రతికూల ప్రభావం లేకపోతే 148 మీటర్ల ఎత్తు ఒప్పందాన్ని పునఃపరిశీలించేందుకు అభ్యంతరం లేదని ఫడణవీస్ తెలిపారు. తెలంగాణ నీటి అవసరాలకు సహకరించేందుకు తమకు ఎలాంటి అభ్యంతరం లేదని జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ముందుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. స్నేహభావం, సోదరభావంతో మంచి పొరుగు రాష్ట్రాలుగా ముందుకు వెళ్లాలని అభిప్రాయపడ్డారు. గతంలో ఇతర రాష్ట్రాలతో మహారాష్ట్ర పలు అంతర్రాష్ట్ర సమస్యలను పరిష్కరించుకుందని గుర్తుచేశారు.పరస్పర చర్చలు, సహకారంతో ఆయా సమస్యలకు పరిష్కారం కనుగొన్నామని వివరించారు. తుమ్మిడిహెట్టి ఆనకట్ట విషయంలో కేంద్ర జలసంఘం తన పరిధిలో అవసరమైన అధ్యయనాలు చేపడుతుందని, సాంకేతిక పరిశీలనలు కొనసాగిస్తుందని అన్నారు. ఈలోపు రెండు రాష్ట్రాల నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శుల నేతృత్వంలో అధికారుల కమిటీ ఏర్పాటు చేయాలని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిపాదించారు. బ్యారేజీ ఎత్తు, నీటి లభ్యతపై కమిటీ సమగ్రంగా అధ్యయనం చేయాలని మహారాష్ట్రలో ముంపునకు గురయ్యే భూములు, ప్రభావిత ప్రాంతాలను పరిశీలించాలని అన్నారు. పరిహారం, ఇతర సాంకేతిక అంశాలను కూడా అధ్యయనం చేయాలని చెప్పారు. తదుపరి సమావేశాల నిర్వహణ, కాలపరిమితులను నిర్ణయించి ప్రాజెక్టుపై ముందుకు వెళ్లేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని తెలిపారు.దేశంలోని అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని ఇరువురు ముఖ్యమంత్రులు తెలిపారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని గిరిజనులు, ఆదివాసీలు, అభివృద్ధి అవకాశాలు అందని వర్గాల సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి కృషి చేయాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్?లో జరగనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్?కు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్?ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. ఆహ్వానంపై సానుకూలంగా స్పందించిన ఫడ్నవీస్ సదస్సులో పాల్గొనేందుకు ఆసక్తి ఉందని, హాజరయ్యేందుకు ప్రయత్నిస్తానని తెలిపారు.

నిప్పులాంటి నిజాల ప్రతిబింబం
నిలువుటద్దం
మంగళవారం 27-10-2026

కేటీఆర్‌ను కలిసిన ఎమెలే జీఎఆర్

సదీప్ రెడి నిశితారానికి ఆహాన.. దసరా శుభాకాక్షలు

పటాన్‌చెరు , నిలువుటద పతినిధి; బీఆర్ఎస్ వరిగ్ పెసిడెట్, మాజీ మతి కేటీఆర్‌ను పటాన్‌చెరు ఎమెలే గూడె మహిపాల్ రెడి (జీఎఆర్) సోమవార మరాదపూరకగా కలిశారు. ఈ నెల 30న హైదరాబాద్‌లో జరగనున తన సోదరుడు గూడె మధుసూదన్ రెడి కుమారుడు సదీప్ రెడి నిశితార వేడుకకు హాజరు కావాలని కేటీఆర్‌ను ఆహానిచారు. అనతర విజయదశమి పరదినాని పురసరిచుకుని కేటీఆర్‌కు దసరా శుభాకాక్షలు తెలిపారు.

చమన్ సింగ్, సంగిశెట్టిలకు 'మల్లావఝుల' పురస్కారం

వచ్చేనెల 3న కేటీఆర్ చేతులమీదుగా అవార్డు ప్రధానం

తెలంగాణ వికాస సమితి ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరానికిగాను ప్రముఖ కవి, కథా రచయిత చమన్ సింగ్, 2025-26 సంవత్సరానికిగాను ప్రముఖ సాహిత్య విమర్శకులు, పరిశోధకులు సంగిశెట్టి శ్రీనివాస్ లను ప్రముఖ కవి, గీత రచయిత, గోదావరి గొంతుక మల్లావఝుల సదాశివుడు స్మారక పురస్కారానికి ఎంపిక చేసినట్లు సమితి గౌరవ అధ్యక్షుడు కవి, గాయకుడు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ ప్రకటించారు. వచ్చేనెల 3న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ చేతులమీదుగా అవార్డు ప్రధానం చేయనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు సోమవారం మధ్యాహ్నం హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్సీ దేశపతి మాట్లాడుతూ... ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో మల్లావఝుల సదాశివుడు రాసిన'తలాపునా పారుతుంది గోదారీ... నా చేనూ నా చెలకా ఎడారి' పాట తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ఎత్తిచూపిందని గుర్తు చేశారు. అదేవిధంగా కుల వివక్షపై మల్లావఝుల రాసిన 'ఎన్నాళ్లు ఈ వెలివేత, ఎన్నాళ్లు ఈ వలపోత' అనే గేయం సమాజాన్ని పట్టి పీడిస్తున్న జాఢ్యాన్ని కళ్లకు కట్టినట్లు చూపిందన్నారు. తెలంగాణ ప్రజల్లో పోలీసుల హింసతో వలసపోతున్న యువతరం 'ఏమున్నదక్కో.. ఏమున్నదక్కా.. ముల్లె సదురుకున్న, ఎల్లిపోతా ఉన్న, ఈ ఊళ్లె నాకింక ఏమున్నదక్కా..' అనే పాటతోపాటు, వరకట్న వేధింపులపై 'పారాణి ఆరలేదు చెల్లెలా.. నీకు నూరేళ్లు నిండినాయా చెల్లెలా..' పాటలు ఆనాటి సమాజాన్ని పట్టి పీడిస్తున్న వరకట్న కోరల జాఢ్యంపై మల్లావఝుల తిరుగుబాటు గేయాలుగా ప్రజల హృదయాల్లో నిలిచిపోయాయన్నారు. అందుకే, ప్రతి ఏటా మల్లావఝుల పేరిట స్మారక పురస్కారాన్ని అణగారిన కులాల పక్షాన రచనలు చేసి, ప్రజల గొంతుకై నిలిచిన ప్రజా కవులకు ఇస్తున్నట్లు ఎమ్మెల్సీ దేశపతి వివరించారు. క్రమంలో ఇప్పటివరకూ 90శాతానికి పైగా దళిత, బహుజన కవులకే ఈ అవార్డు అందజేశారన్నారు. మల్లావఝుల స్మారక పురస్కారాన్ని అందుకున్న వారిలో ప్రజా గొంతుకలై నిలిచిన కవులు గూడ అంజన్న, జయరాజు, గోరేటి వెంకన్న, నందిని సిధారెడ్డి,దేశపతి శ్రీనివాస్, విమలక్క, నిస్సార్, మిట్టపల్లి సురేందర్, ఏపూరి సోమన్న, తైదల అంజన్న, వజ్జల శివకుమార్, బెల్లి యాదయ్య, ఆయాచితం శ్రీధర్, మోహన్ ఋషి, మునాస వెంకట్, వనపట్ల సుబ్బయ్య, కోడూరి విజయ్ కుమార్ తదితరులు ఉన్నారని తెలంగాణ వికాస సమితి అధ్యక్షుడు వనపట్ల సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి మల్లావఝుల విజయానంద్ వివరించారు. సాహిత్య, సాంస్కృతిక రంగాల్లో విశిష్ట సేవలందించినందుకుగాను ప్రముఖ రచయిత్రి తిరునగరి దేవకీదేవి, గోదావరిఖనికి చెందిన ప్రముఖ గాయకుడు కవ్వంపల్లి స్వామికి అదే రోజున ప్రత్యేక సత్కారాలు అందజేయనున్నట్లు వారు వెల్లడించారు.

వాల్మీకి మహర్షి జయంతి వార్త

సత్యధర్మాల సారథి ఆదికవి వాల్మీకి మహర్షి!

రామాయణ మహాకావ్యం సమాజానికి నిత్య స్ఫూర్తి

వాల్మీకి మహర్షి జయంతి వేడుకల్లో దొడ్ల వెంకటేష్ గౌడ్.......

శేరిలింగంపల్లి నిలువుటద్దం ప్రతినిధి::::

హైదరాబాద్: సత్యం, ధర్మం, న్యాయం, మానవీయ విలువలను ప్రపంచానికి చాటిచెప్పిన ఆదికవి వాల్మీకి మహర్షి జీవితం, ఆయన రచించిన రామాయణ మహాకావ్యం సమాజానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు.వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకుని ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ, అంబేద్కర్ నగర్‌లో ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహం వద్ద సీనియర్ నాయకుడు బోయ కిషన్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దొడ్ల వెంకటేష్ గౌడ్ వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ సాహితీ చరిత్రలో రామాయణ మహాకావ్యానికి విశిష్టమైన స్థానం ఉందని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, నైతిక విలువలు, ఆదర్శవంతమైన జీవన విధానాలకు రామాయణం ప్రతీకగా నిలుస్తోందన్నారు. తరతరాలకు మార్గదర్శకంగా నిలిచే రామాయణంలోని సందేశాలు నేటి సమాజానికి కూడా ఎంతో అవసరమని తెలిపారు.

ఆధ్యాత్మిక పరివర్తనకు ప్రతీక వాల్మీకి మహర్షి

సంస్కృత సాహిత్యంలో ఆదికవిగా ప్రసిద్ధి చెందిన వాల్మీకి మహర్షి జీవితం గొప్ప పరివర్తనకు నిదర్శనమని దొడ్ల వెంకటేష్ గౌడ్ వివరించారు. నారద మహర్షి ప్రేరణతో ఆధ్యాత్మిక మార్గంలో పయనించి, రామనామ స్మరణ ద్వారా ఉన్నతమైన స్థితిని చేరుకున్నట్లు పురాణ కథనాలు తెలియజేస్తున్నాయని అన్నారు. ఆయన జీవితం మనిషిలో మార్పు సాధ్యమేనని, సత్ప్రవర్తనతో ఉన్నతమైన లక్ష్యాలను చేరుకోవచ్చని చాటిచెబుతోందని పేర్కొన్నారు.వాల్మీకి మహర్షి బోధనలు, రామాయణంలోని ఆదర్శాలు సమాజంలో సత్యనిష్ఠ, ధర్మబద్ధమైన జీవనం, పరస్పర గౌరవం, మానవత్వం వంటి విలువలను పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు. మహర్షి జయంతి వేడుకలను నిర్వహించడం ద్వారా ఆయన ఆశయాలను స్మరించుకోవడంతోపాటు, భావితరాలకు భారతీయ సంస్కృతి గొప్పతనాన్ని తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, మారెళ్ల శ్రీనివాస్, మల్లేష్, మహేష్, వాలి నాగేశ్వరరావు, రవీందర్, నాగరాజు, జనార్ధన్, పూలరంగడు, రాజేష్, మొదులేటి, పత్తిరత్త కాలనీ వాసులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనలో బండి రమేష్

భక్తిభావంతో అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

మోతీనగర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్

ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందుతాయి: బండి రమేష్.........



కూకట్‌పల్లి, నిలువుటద్దం ప్రతినిధి::::కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మోతీనగర్ డివిజన్, పీఆర్ నగర్‌లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. పీఆర్ నగర్‌లోని శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోపిశెట్టి రఘు ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న బండి రమేష్‌కు ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు స్వాగతం పలికారు. అనంతరం పురోహితులు, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి శ్రీ అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో స్వామివారి ఆశీస్సులు పొందారు. స్వామివారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత.. సమాజంలో ఐక్యత

ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యత, సోదరభావం, పరస్పర సహకార స్ఫూర్తిని బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. దేవాలయాలు మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, తరతరాలుగా వస్తున్న ఆధ్యాత్మిక విలువలను కాపాడటంలో ఆలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.ఇలాంటి పవిత్ర కార్యక్రమాలు ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి సామాజిక ఐక్యతకు దోహదపడతాయని అన్నారు. దేవాలయాల అభివృద్ధికి, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.

భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణం

శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం భక్తిమయంగా మారింది.ఈ కార్యక్రమంలో గోపిశెట్టి రాఘవేందర్, సతీష్ గౌడ్, గోపాల్ చౌదరి, లక్ష్మయ్య, బుచయ్య, ఉపేందర్, గంట శ్రీను, ఇందర్‌జీత్ సింగ్, కిరణ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపనలో బండి రమేష్

భక్తిభావంతో అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

మోతీనగర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించిన బండి రమేష్

ఆధ్యాత్మిక కార్యక్రమాలతో సమాజంలో ఐక్యత, సోదరభావం పెంపొందుతాయి: బండి రమేష్.........

కూకట్‌పల్లి, నిలువుటద్దం ప్రతినిధి::::



కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మోతీనగర్ డివిజన్, పీఆర్ నగర్‌లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. పీఆర్ నగర్‌లోని శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోపిశెట్టి రఘు ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న బండి రమేష్‌కు ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు స్వాగతం పలికారు. అనంతరం పురోహితులు, ఆలయ కమిటీ సభ్యులతో కలిసి శ్రీ అయ్యప్ప స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో స్వామివారి ఆశీస్సులు పొందారు. స్వామివారి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత.. సమాజంలో ఐక్యత

ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యత, సోదరభావం, పరస్పర సహకార స్ఫూర్తిని బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. దేవాలయాలు మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని, తరతరాలుగా వస్తున్న ఆధ్యాత్మిక విలువలను కాపాడటంలో ఆలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.ఇలాంటి పవిత్ర కార్యక్రమాలు ప్రజలందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి సామాజిక ఐక్యతకు దోహదపడతాయని అన్నారు. దేవాలయాల అభివృద్ధికి, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు.

భక్తుల సందడితో ఆధ్యాత్మిక వాతావరణం

శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణం భక్తిమయంగా మారింది.ఈ కార్యక్రమంలో గోపిశెట్టి రాఘవేందర్, సతీష్ గౌడ్, గోపాల్ చౌదరి, లక్ష్మయ్య, బుచయ్య, ఉపేందర్, గంట శ్రీను, ఇందర్‌జీత్ సింగ్, కిరణ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

"ఆపదలో అండగా.. అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పి. జ్యోతికి బండి రమేష్ పరామర్శ! త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష.. వైద్య చికిత్సపై ఆసుపత్రి ఎండీతో చర్చ

కూకట్‌పల్లి, అక్టోబర్ 26 (నిలువుటద్దం ప్రతినిధి): అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పి. జ్యోతిని టీపీసీసీ ఉపాధ్యక్షులు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ పరామర్శించారు. సోమవారం బేగంపేటలోని వెల్నెస్ హాస్పిటల్‌కు వెళ్లిన ఆయన, బండి రమేష్ కార్యాలయ పీఏ పౌర్ణిమ తల్లి జ్యోతి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆమె త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జ్యోతికి అందిస్తున్న వైద్య సేవలపై ప్రత్యేకంగా ఆరా తీశారు. అనంతరం వెల్నెస్ హాస్పిటల్ ఎండీ శ్రీకాంత్ గౌడ్‌ను కలిసి, జ్యోతి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, అందిస్తున్న వైద్య చికిత్సకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఆమెకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించి, వారికి మనోధైర్యాన్ని అందించడం మానవతా దృక్పథానికి నిదర్శనమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు." '

ఆంధ్ర హౌస్ నూతన రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కూకట్ పల్లి పాత్రికేయులు

కూకట్ పల్లి నిలువుటద్దం ప్రతినిధి : కూకట్‌పల్లి వివేకానంద నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆంధ్ర హౌస్ రెస్టారెంట్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. రెస్టారెంట్ నిర్వాహకులు క్రాంతి కుమార్, గోపి చారి మరియు వారి మిత్రుల ఆహ్వానం మేరకు కూకట్ పల్లి పాత్రికేయులు రాష్ట్ర బీసీ నాయకులు జర్నలిస్టు తెల్ల హరికృష్ణ, మైత్రి కన్స్ట్రక్షన్స్ ఎండి దాసరి రాహుల్ ప్రదీప్, ఎడ్ల రంజిత్, నామాల శ్రీధర్, మారుతి సాగర్, కాసాని రంజిత్, అనిల్ యాదవ్ ఈ కార్యక్రమానికి హాజరై రెస్టారెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఘన స్వాగతం పలికి అతిధులను శాలువాతో సన్మానించారు. అనంతరం తెల్ల హరికృష్ణ రెస్టారెంట్ నిర్వాహకులు క్రాంతి కుమార్, గోపి చారి మరియు వారి మిత్రులను అభినందిస్తూ, ఆంధ్ర హౌస్ రెస్టారెంట్ ప్రజల ఆదరణ పొందుతూ విజయవంతంగా కొనసాగాలని, లాభాల బాటలో పయనించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా, వినియోగదారులకు రుచి, శుచి, నాణ్యతతో కూడిన ఆహారాన్ని అందించాలని, పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రెస్టారెంట్‌కు వచ్చే వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రెస్టారెంట్ నిర్వాహకులు, వారి మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

భక్తి వైభవంతో అయ్యప్ప స్వామి విగ్రహ ప్రాణప్రతిష్ఠ మహోత్సవం.. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బండి రమేష్

మోతీనగర్‌లో ఆధ్యాత్మిక సందడి.. భక్తిశ్రద్ధలతో సాగిన ప్రాణప్రతిష్ఠ వేడుకలు......

కూకట్‌పల్లి నిలువుటద్దం ప్రతినిధి : కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మోతీనగర్ డివిజన్ పరిధి పాండురంగ నగర్ కాలనీలో శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి విగ్రహ ప్రాణప్రతిష్ఠ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. మోతీనగర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్ ఆహ్వానం మేరకు కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ ఈ కార్యక్రమానికి హాజరై అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా, భక్తులు భక్తిపారవశ్యంతో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వామివారి విగ్రహ ప్రాణప్రతిష్ఠ మహోత్సవం భక్తుల సందడి మధ్య ఘనంగా కొనసాగింది.

నిప్పులాంటి నిజాల ప్రతిబింబం
నిలువుటద్దం
మంగళవారం 27-10-2026

భవిష్యత్ తరాలకు ఆస్తులు కాదు

ఆరోగ్యకర వాతావరణం ఇవ్వాలి

జవహర్‌నగర్ డంపింగ్ యార్డు సమస్య ఒక్క ప్రాంతం పరిధి కాదు..

హైదరాబాద్‌లోని కోటిన్నర జనాభాపై ప్రభావం..

ప్రజల్లో అవగాహన, క్షేత్రస్థాయి భాగస్వామ్యంతోనే చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం

ఎంపీ ఈటల రాజేందర్ పోరాటానికి పూర్తి మద్దతు

తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షురాలు, జీహెచ్ ఎంసీ మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి........

హైదరాబాద్ నిలువుటద్దం ప్రతినిధి: రాబోయే తరాలకు సంపదలు, ఆస్తులు పంచడం కంటే స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాల్సిన నైతిక బాధ్యత సమాజంపై ఉందని తెలంగాణ రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షురాలు, నగర మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి స్పష్టం చేశారు. మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో బేగంపేట టూరిజం ప్లాజాలో జవహర్‌నగర్ డంపింగ్ యార్డు కాలుష్య సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సదస్సులో పాల్గొన్న ఆమె మాట్లాడుతూ పలు సూచనలు, సలహాలు అందించారు. 2000వ సంవత్సరంలో ప్రారంభమైన జవహర్‌నగర్ డంపింగ్ యార్డు మొదట్లో కేవలం స్థానిక అవసరాల కోసమే అనుకున్నప్పటికీ, నేడు అది గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కోటిన్నర జనాభాకు, 300 డివిజన్లకు సంబంధించిన పెను సమస్యగా మారిందన్నారు. 2009లో నేను మేయర్‌గా ఉన్న సమయం నుంచే ఈ సమస్య తీవ్రతపై దృష్టి సారించాం. అప్పట్లో ఉన్న 24 అసెంబ్లీ నియోజకవర్గాలు ప్రస్తుతం 28కి పెరిగాయి. గ్రేటర్ నగర చెత్తనంతటినీ కేవలం ఒకే ఒక్క ప్రాంతంపై రుద్దడం ఎంతమాత్రం సమర్థనీయం కాదని స్పష్టంగా చెప్పారు.

తడి-పొడి చెత్త సేకరణ వైఫల్యాలు -- సివిక్ అవేర్‌నెస్ అవసరం:

మా హయాంలో ఇళ్ల నుంచే చెత్తను వేరుచేయాలనే ఉద్దేశంతో ఆకుపచ్చ (గ్రీన్), నీలం (బ్లూ) డస్ట్‌బిన్లను ఇంటింటికీ పంపిణీ చేశాం. కానీ క్షేత్రస్థాయిలో ప్రజల్లో అవగాహన (సివిక్ అవేర్‌నెస్) కొరవడటం వల్ల ఆశించిన స్థాయిలో చెత్త వేరుపడలేదు. ప్రస్తుతం మున్సిపల్ అధికారులు మూడు రకాల డస్ట్‌బిన్లు ఇస్తామంటున్నా, ప్రజల్లో పౌర బాధ్యత, చైతన్యం పెరగనంతవరకు ఎన్ని డస్ట్‌బిన్లు ఇచ్చినా ఫలితం శూన్యమన్నారు.

తీవ్రమవుతున్న కాలుష్యం -- ప్రజారోగ్యంపై దుష్ప్రభావాలు:

నిత్యం వేల టన్నుల చెత్త గుట్టలుగా పేరుకుపోతుండటంతో గాలి, భూగర్భ జలాలు విషతుల్యంగా మారాయి. డంపింగ్ యార్డు పరిసరాల్లో 15 నుంచి 20 కిలోమీటర్ల మేర ప్రజలు తీవ్ర దుర్వాసన, పొగతో నరకయాతన అనుభవిస్తున్నారు. స్థానిక ప్రాంతాల్లో దాదాపు 60% నుంచి 80% మంది ప్రజలు శ్వాసకోశ వ్యాధులు, చర్మవ్యాధులు, ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్లు మరియు తీవ్రమైన క్యాన్సర్ బారిన పడుతుండటం అత్యంత ఆందోళనకరమన్నారు. తాగునీరు సైతం కలుషితమై ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతోందని ఆవేదన వ్యక్తం చేసారు.

ఎన్‌జీటీ (చీ+ు) ఆదేశాలు -- ప్రభుత్వ నిబంధనల అమలు:

జవహర్‌నగర్ వ్యర్థాల నిర్వహణపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (చీ+ు) ఇచ్చిన ఆదేశాలను, అలాగే 2016 సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిబంధనలను ప్రభుత్వం తు.చ. తప్పకుండా అమలు చేయాలి. ప్రభుత్వాలు మారినా ప్రజల సమస్యలు పరిష్కారం కాకపోవడం బాధాకరం. ప్రజల ప్రాథమిక హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

స్థానిక సంఘాల భాగస్వామ్యం -- శాశ్వత పరిష్కార మార్గాలు:

ఇలాంటి రౌండ్‌టేబుల్ సమావేశాలు, కాన్ఫరెన్స్‌లు కేవలం హోటల్ గదులకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో కాలనీ అసోసియేషన్లు, బస్తీ కమిటీలతో విస్తృతంగా నిర్వహించాలి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రతి నియోజకవర్గంలో వికేంద్రీకృత వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్లు ఏర్పాటు చేసి, చెత్త నుంచి విద్యుత్, గ్యాస్, ఎరువులు తయారు చేసేలా ప్రణాళికలు రూపొందించాలి. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న 'స్వచ్ఛ భారత్' పథకాలు, నిధులను సమర్థంగా వినియోగించుకుని స్థానిక ప్రజలకు శాశ్వత విముక్తి కల్పించాలని పేర్కొన్నారు.

ఇది ఒక్క నియోజకవర్గం సమస్య కాదు..

జవహర్‌నగర్ డంపింగ్ యార్డు సమస్య కేవలం ఒక ప్రాంతానికో లేదా ఒక నియోజకవర్గానికో పరిమితమైంది కాదని, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని సుమారు కోటిన్నర జనాభా, 300 డివిజన్లకు సంబంధించిన తీవ్రమైన అంశమని బండ కార్తీక రెడ్డి పేర్కొన్నారు. నగరం నానాటికీ విస్తరిస్తున్న వేళ, నగరవ్యాప్తంగా ఉన్న 28 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వికేంద్రీకృత వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆమె సూచించారు. ప్రజా చైతన్యంతోనే వ్యర్థాల విభజన సాధ్యమన్నారు..ఇలాంటి మేధోమథన సదస్సులను క్షేత్రస్థాయికి తీసుకెళ్లి కాలనీ అసోసియేషన్లు, బస్తీ కమిటీలతో విస్తృతంగా చర్చలు జరపాలని కోరారు.

ఈటల పోరాటానికి సంఘీభావం..

బాధిత ప్రజల పక్షాన నిలబడి డంపింగ్ యార్డు సమస్యపై పోరాటం చేస్తున్న ఎంపీ ఈటల రాజేందర్‌కు ఆమె పూర్తి మద్దతు ప్రకటించారు. బాధిత ప్రజల పక్షాన నిలబడి ఈ సమస్యపై అలుపెరగని పోరాటం చేస్తున్న ఎంపీ ఈటల రాజేందర్ అన్న గారికి మనస్ఫూర్తిగా అభినందనలు. అక్టోబర్ 27న చేపట్టబోయే పాదయాత్రతో పాటు, భవిష్యత్తులో ప్రభుత్వంపై చేపట్టే ఎలాంటి కార్యాచరణకైనా, పోరాటానికైనా మా సంపూర్ణ మద్దతు, సహకారం ఉంటాయని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను. కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛ భారత్ నిధులు, పథకాలను సమర్థంగా వినియోగించుకుంటూ రాష్ట్ర ప్రభుత్వంతో పోరాడి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తామంతా సంపూర్ణంగా సహకరిస్తామని కార్తీక రెడ్డి తెలిపారు. మల్కాజిగిరి ఎంపీ, మాజీమంత్రి ఈటల రాజేందర్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని బేగంపేట టూరిజం ప్లాజా హోటల్‌లో జవహర్ నగర్ డంపింగ్ యార్డు సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ మురళీ మనోహర్ అధ్యక్షత వహించారు. మేధావులు, పర్యావరణ వేత్తలు (దొంతి నరసింహ రెడ్డి, కే. పురుషోత్తం రెడ్డి, మల్లికార్జున తదితరులు), మాజీ ఐఏఎస్ అధికారి చిరంజీవులు, బీజేపీ శాసనసభాపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్థానిక డంపింగ్ యార్డు బాధితులు పాల్గొన్నారు.

యువతలో బీజేపీకి పెరుగుతున్న ఆదరణ.. ప్రశాంత్ నగర్‌లో పార్టీలో చేరిన పలువురు యువకులు!

ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం, కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఆకర్షితులై బీజేపీలో చేరికలు..........

ప్రశాంత్ నగర్ నిలువుటద్దం ప్రతినిధి: ప్రశాంత్ నగర్ డివిజన్ పరిధిలోని ఏవీబీపురానికి చెందిన పలువురు యువకులు భారతీయ జనతా పార్టీలో చేరారు. యువ నాయకులు కార్తీక్, లక్ష్మణరావు నాయకత్వంలో, జిల్లా ప్రధాన కార్యదర్శి యంజల పద్మయ్య ఆధ్వర్యంలో సోమవారం ఈ చేరికల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా బీజేపీ అధ్యక్షుడు గిరి వర్ధన్ రెడ్డి, నిజామాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మాధవరం కాంతారావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు హాజరయ్యారు. వారి సమక్షంలో నూతనంగా పార్టీలో చేరిన యువకులకు నాయకులు స్వాగతం పలికారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం, దేశాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలు, కేంద్ర ప్రభుత్వ పనితీరు తమను ఆకర్షించాయని పార్టీలో చేరిన యువకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, యువత పార్టీ సిద్ధాంతాల పట్ల ఆసక్తి చూపుతూ పార్టీలో చేరడం సంతోషకరమని అన్నారు. దేశాభివృద్ధి, ప్రజాసేవలో యువత చురుకైన పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడానికి యువత ముందుండాలని సూచించారు. నూతనంగా పార్టీలో చేరిన యువకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ నగర్ డివిజన్ అధ్యక్షుడు వీరన్ కుమార్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'స్మార్ట్ మీటర్లు ఆదాయం పెంచేందుకు కాదు.. ప్రజలకు పారదర్శక విద్యుత్ సేవలందించేందుకే! విద్యుత్ వినియోగంపై నిరంతర పర్యవేక్షణ..

బిల్లుల్లో స్పష్టత.. పొదుపునకు సాంకేతిక పరిజ్ఞానం

నవంబర్‌లో స్మార్ట్ మీటర్ల వినియోగదారుల కోసం ప్రత్యేక

మొబైల్ యాప్ జీడిమెట్ల స్మార్ట్ గ్రిడ్ ప్రాజెక్టును పరిశీలించిన

టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ జితేశ్ వి. పాటిల్.......

జీడిమెట్ల, అక్టోబర్ 26 (నిలువుటద్దం):::: విద్యుత్ వినియోగదారులకు పారదర్శకమైన బిల్లింగ్, నాణ్యమైన విద్యుత్ సరఫరా, మెరుగైన సేవలు అందించడమే స్మార్ట్ మీటర్లు, స్మార్ట్ గ్రిడ్ వ్యవస్థ ప్రధాన లక్ష్యమని తెలంగాణ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్‌పీడీసీఎల్) చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ జితేశ్ వి. పాటిల్ స్పష్టం చేశారు. స్మార్ట్ మీటర్ల ఉద్దేశం సంస్థ ఆదాయాన్ని పెంచడం మాత్రమే కాదని, వినియోగదారులు తమ విద్యుత్ వినియోగాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుని, అవసరానికి అనుగుణంగా నియంత్రించుకుంటూ బిల్లులను ఆదా చేసుకునేలా అవగాహన కల్పించడమేనని పేర్కొన్నారు. సోమవారం జీడిమెట్ల స్మార్ట్ గ్రిడ్ పైలట్ ప్రాజెక్టు పరిధిలోని షాపూర్‌నగర్ అపురూప కాలనీలో ఆయన పర్యటించి, స్మార్ట్ మీటర్లు, విద్యుత్ పంపిణీ ఆటోమేషన్ వ్యవస్థ పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా స్మార్ట్ మీటర్ల ద్వారా అందుతున్న సేవలు, బిల్లింగ్ విధానం, విద్యుత్ వినియోగ పర్యవేక్షణ, సరఫరా అంతరాయాల నియంత్రణకు చేపడుతున్న చర్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వినియోగదారులతో నేరుగా మాట్లాడిన సీఎండీ పర్యటనలో భాగంగా వినియోగదారు మద్దిపాటి మాధురి లతతో పాటు పలువురు వినియోగదారులతో సీఎండీ నేరుగా మాట్లాడారు. స్మార్ట్ మీటర్ల పనితీరు, విద్యుత్ వినియోగ వివరాలను తెలుసుకునే విధానం, బిల్లుల రూపకల్పన, వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. స్మార్ట్ మీటర్ల ద్వారా రోజువారీ విద్యుత్ వినియోగాన్ని పరిశీలించడంతోపాటు, ఏ సమయంలో ఎంత విద్యుత్ ఖర్చవుతోంది, ఎప్పుడు వినియోగం పెరుగుతోంది అనే వివరాలను తెలుసుకోవచ్చని వివరించారు. ఈ సమాచారాన్ని విశ్లేషించుకోవడం ద్వారా అధిక విద్యుత్ వినియోగానికి గల కారణాలను గుర్తించి, అవసరమైన చోట వినియోగాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. తద్వారా విద్యుత్ బిల్లులపై స్పష్టత ఏర్పడటంతోపాటు, అనవసర ఖర్చులను నియంత్రించుకునే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. చిన్నప్పటి నుంచే పిల్లలకు విద్యుత్ పొదుపుపై అవగాహన కల్పించాలి విద్యుత్‌ను బాధ్యతాయుతంగా వినియోగించే అలవాట్లు చిన్నప్పటి నుంచే పిల్లల్లో పెంపొందించాలని సీఎండీ సూచించారు. ఇంట్లో ఎన్ని విద్యుత్ పరికరాలు ఉన్నాయి, వాటి వినియోగం ఎంత, ఏ పరికరాలు అధిక విద్యుత్‌ను వినియోగిస్తున్నాయి, బిల్లు ఎందుకు పెరుగుతోంది వంటి అంశాలను పిల్లలకు వివరించాలని తెలిపారు. విద్యుత్ వినియోగంపై కుటుంబ సభ్యులందరికీ అవగాహన ఉంటే అనవసర విద్యుత్ ఖర్చులను తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. సొంత ఊర్లకు వెళ్లినప్పుడు కూడా కుటుంబ సభ్యులు, స్థానికులతో విద్యుత్ బిల్లులు, పొదుపు చర్యలపై చర్చించడం ద్వారా సమాజంలో విద్యుత్ పొదుపుపై విస్తృత అవగాహన కల్పించవచ్చని సూచించారు. 11,904 మంది వినియోగదారుల కోసం జీడిమెట్ల స్మార్ట్ గ్రిడ్ ప్రాజెక్టు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా మంజూరు చేసిన స్మార్ట్ గ్రిడ్ పైలట్ ప్రాజెక్టుల్లో జీడిమెట్ల ప్రాజెక్టు ఒకటి. రంగారెడ్డి నార్త్ సర్కిల్ పరిధిలోని జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో జీడిమెట్ల, షాపూర్‌నగర్ సెక్షన్లకు చెందిన అన్ని కేటగిరీల వినియోగదారులకు ప్రయోజనం చేకూర్చేలా ఈ ప్రాజెక్టును రూపొందించారు. ఈ ప్రాజెక్టు ద్వారా మొత్తం 11,904 మంది వినియోగదారులకు సేవలు అందించేలా ప్రణాళిక రూపొందించారు. అడ్వాన్స్‌డ్ మీటరింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (ూవీ×), పీక్ లోడ్ నిర్వహణ, విద్యుత్ సరఫరా అంతరాయాల నిర్వహణ వ్యవస్థ (ూమీూ), విద్యుత్ నాణ్యత పర్యవేక్షణ వంటి కీలక సదుపాయాలు ఇందులో భాగంగా ఉన్నాయి. ఈ ప్రాజెక్టును కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ తొలుత రూ.41.82 కోట్లతో మంజూరు చేసింది. 2015 అక్టోబర్‌లో మెస్సర్స్ ఈసీఐఎల్, హైదరాబాద్‌కు లెటర్ ఆఫ్ ఇంటెంట్ (ూశీ×) జారీ చేయగా, 2016 మార్చిలో ఒప్పందం కుదిరింది. ప్రాజెక్టు నిర్వహణ కన్సల్టెన్సీ బాధ్యతలను సీపీఆర్ఐ, బెంగళూరు చేపట్టింది. అనంతరం ప్రాజెక్టు తుది వ్యయాన్ని రూ.29.86 కోట్లుగా ఆమోదించారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం 50 శాతానికి సమానమైన రూ.14.93 కోట్ల గ్రాంటును 2022--23లో పూర్తిగా విడుదల చేయగా, మిగిలిన మొత్తాన్ని టీజీఎస్‌పీడీసీఎల్ సమకూర్చింది. 2019 మార్చి 30న ఈ ప్రాజెక్టును అధికారికంగా ప్రారంభించి వినియోగదారులకు సేవలు అందుబాటులోకి తీసుకొచ్చారు. 8,331 స్మార్ట్ మీటర్లు ప్రస్తుతం వినియోగంలో జీడిమెట్ల స్మార్ట్ గ్రిడ్ ప్రాజెక్టులో భాగంగా మొత్తం 8,882 సింగిల్ ఫేజ్ స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేశారు. వీటిలో ప్రస్తుతం జీడిమెట్ల సెక్షన్‌లో 5,412, షాపూర్‌నగర్ సెక్షన్‌లో 2,919 చొప్పున మొత్తం 8,331 స్మార్ట్ మీటర్లు వినియోగంలో ఉన్నాయి. విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు 11 కేవీ ఫీడర్లపై వివిధ ఆటోమేషన్ పరికరాలను ఏర్పాటు చేశారు. ఆటో రీక్లోజర్లు (ూ=ం) -- 66 సెక్షనలైజర్లు -- 79 రింగ్ మెయిన్ యూనిట్లు (=వీఖం) -- 54 ఫాల్ట్ పాసేజ్ ఇండికేటర్లు (ఖీ×ం) -- 31 వీటితోపాటు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల లోడ్, ఆయిల్ ఉష్ణోగ్రత, వోల్టేజ్ పరిస్థితులను పర్యవేక్షించేందుకు ట్రాన్స్‌ఫార్మర్ మానిటరింగ్ యూనిట్లు (ువీఖం), వినియోగదారులకు విద్యుత్ వినియోగ వివరాలను చూపేందుకు కన్స్యూమర్ డిస్‌ప్లే యూనిట్లు (జణఖం), అవసరమైన కమ్యూనికేషన్ నెట్‌వర్క్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ వ్యవస్థలను ఏర్పాటు చేశారు. విద్యుత్ అంతరాయం ఏర్పడితే.. వేగంగా సరఫరా పునరుద్ధరణ స్మార్ట్ గ్రిడ్ ఆటోమేషన్ వ్యవస్థ ద్వారా విద్యుత్ పంపిణీలో తలెత్తే లోపాలను త్వరగా గుర్తించి, ప్రభావిత ప్రాంతాన్ని వేరుచేసి, మిగిలిన ప్రాంతాలకు విద్యుత్ సరఫరాను వేగంగా పునరుద్ధరించే అవకాశం ఉంటుంది. 11 కేవీ ఫీడర్‌లో లోపం ఏర్పడినప్పుడు ఫాల్ట్ పాసేజ్ ఇండికేటర్లు, ఆటో రీక్లోజర్లు, సెక్షనలైజర్ల సహాయంతో సమస్య ఉన్న ప్రాంతాన్ని గుర్తించవచ్చు. అనంతరం రింగ్ మెయిన్ యూనిట్ల ద్వారా ప్రత్యామ్నాయ మార్గంలో విద్యుత్ సరఫరాను పునరుద్ధరించవచ్చు. దీనివల్ల విద్యుత్ అంతరాయానికి గురయ్యే వినియోగదారుల సంఖ్య, అంతరాయం కొనసాగే సమయం తగ్గే అవకాశం ఉంటుందని అధికారులు వివరించారు. ప్రతి నెల ఐదో తేదీలోపు బిల్లులు.. అంచనా బిల్లుల సమస్యలకు చెక్ స్మార్ట్ మీటర్ల ద్వారా విద్యుత్ వినియోగ వివరాలు స్వయంచాలకంగా నమోదవుతాయి. జీడిమెట్ల డివిజన్ పరిధిలో స్మార్ట్ మీటర్లకు సంబంధించిన వినియోగ డేటా ఆధారంగా ప్రతి నెల ఐదో తేదీలోపు బిల్లులు రూపొందించి, వినియోగదారులకు ఎస్ఎంఎస్, ఈ-మెయిల్ ద్వారా పంపించే విధానం అమల్లో ఉందని అధికారులు తెలిపారు. సాంప్రదాయ మీటర్ రీడింగ్‌పై ఆధారపడాల్సిన అవసరం తగ్గడంతో రీడింగ్‌లో తప్పిదాలు, అంచనా బిల్లుల సమస్యలు తగ్గుతాయి. వినియోగదారులు ఇంట్లో అందుబాటులో లేకపోయినా, మీటర్ కమ్యూనికేషన్ వ్యవస్థ సక్రమంగా పనిచేస్తే వినియోగ వివరాలను సేకరించవచ్చు. స్మార్ట్ మీటర్లకు అనుసంధానించిన డిజిటల్ సదుపాయాల ద్వారా రోజువారీ, గంటలవారీ విద్యుత్ వినియోగాన్ని పరిశీలించవచ్చు. గత నెలల వినియోగంతో ప్రస్తుత వినియోగాన్ని పోల్చి చూసుకోవడం ద్వారా బిల్లు పెరగడానికి గల కారణాలను గుర్తించవచ్చు. నెల ముగిసేలోపే అంచనా బిల్లును తెలుసుకుని, విద్యుత్ వినియోగాన్ని నియంత్రించుకునే అవకాశం లభిస్తుంది. విద్యుత్ పొదుపుతో పాటు బిల్లులోనూ ఆదా ఏసీలు, గీజర్లు, పాత రిఫ్రిజిరేటర్లు వంటి పరికరాల వల్ల విద్యుత్ వినియోగం ఎంత పెరుగుతోందో తెలుసుకోవడానికి స్మార్ట్ మీటర్ల డేటా ఉపయోగపడుతుంది. అవసరానికి మించి పనిచేస్తున్న పరికరాలను నియంత్రించడం, వినియోగ సమయాలను మార్చుకోవడం, అనవసరంగా ఆన్‌లో ఉంచిన పరికరాలను నిలిపివేయడం ద్వారా విద్యుత్‌ను ఆదా చేసుకోవచ్చు. విద్యుత్ సరఫరా నిలిచినప్పుడు లేదా తిరిగి ప్రారంభమైనప్పుడు మీటర్, కమ్యూనికేషన్ వ్యవస్థల సామర్థ్యాన్ని బట్టి సంబంధిత సమాచారం సంస్థకు చేరే అవకాశం ఉంటుంది. దీనివల్ల సమస్యను గుర్తించి, అవసరమైన సిబ్బందిని త్వరగా పంపేందుకు వీలవుతుంది. ట్రాన్స్‌ఫార్మర్ మానిటరింగ్ యూనిట్లు, ఫీడర్ ఆటోమేషన్ వ్యవస్థల నుంచి అందే సమాచారంతో వోల్టేజ్ హెచ్చుతగ్గులు, అధిక లోడ్ వంటి పరిస్థితులను పర్యవేక్షించి అవసరమైన సాంకేతిక చర్యలు చేపట్టవచ్చు. విద్యుత్ వినియోగ డేటా, ట్యాంపరింగ్ హెచ్చరికలను విశ్లేషించడం ద్వారా అసాధారణ వినియోగాన్ని గుర్తించి, విద్యుత్ నష్టాలను నియంత్రించేందుకు కూడా ఈ వ్యవస్థ దోహదపడుతుంది. నవంబర్‌లో స్మార్ట్ మీటర్ల ప్రత్యేక మొబైల్ యాప్ స్మార్ట్ మీటర్ల వినియోగదారులకు మరింత సౌకర్యవంతమైన డిజిటల్ సేవలు అందించేందుకు టీజీఎస్‌పీడీసీఎల్‌లోని ఎస్సీఏడీఏ (ూజూణూూ), ఐటీ విభాగాలు సంయుక్తంగా ప్రత్యేక మొబైల్ యాప్‌ను అభివృద్ధి చేశాయి. ప్రస్తుతం పరీక్షల దశలో ఉన్న ఈ యాప్‌ను నవంబర్ 2026లో అందుబాటులోకి తీసుకురావాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ యాప్ ద్వారా వినియోగదారులు రోజువారీ విద్యుత్ వినియోగం, గత మూడు నెలల వినియోగ చరిత్ర, అంచనా బిల్లు, వినియోగంలో వస్తున్న మార్పులు, విద్యుత్ సరఫరా అంతరాయాలకు సంబంధించిన నోటిఫికేషన్లను తెలుసుకునే సదుపాయాలు అందుబాటులోకి రానున్నాయి. ఈ యాప్ అందుబాటులోకి వస్తే వినియోగదారులు తమ విద్యుత్ వినియోగాన్ని మొబైల్ ఫోన్ ద్వారానే పర్యవేక్షించుకోవడంతోపాటు, బిల్లులపై ముందస్తు అవగాహన పెంచుకునే అవకాశం ఉంటుంది. వేసవికి ముందే విద్యుత్ వ్యవస్థ బలోపేతం చేయాలి రానున్న నవంబర్, డిసెంబర్ నెలల్లో విద్యుత్ పంపిణీ వ్యవస్థ బలోపేతానికి అవసరమైన పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సీఎండీ అధికారులను ఆదేశించారు. పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు (ూు=ం), డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు (ఖు=ం), ఫీడర్ల సామర్థ్యం, లోడింగ్ పరిస్థితులను సమీక్షించి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని అదనపు డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు, ఫీడర్ల విభజన (బైఫర్కేషన్), లోడ్ బ్యాలెన్సింగ్ వంటి పనులను గుర్తించాలని పేర్కొన్నారు. వేసవి ప్రారంభానికి ముందే అవసరమైన పనులను పూర్తి చేసి, విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గేలా ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని, విద్యుత్ పంపిణీ వ్యవస్థలో తలెత్తే సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించాలని ఆదేశించారు. పర్యటనలో పాల్గొన్న అధికారులు ఈ పర్యటనలో టీజీఎస్‌పీడీసీఎల్ డైరెక్టర్ (కమర్షియల్) సీహెచ్. చక్రపాణి, మేడ్చల్ చీఫ్ ఇంజినీర్ రమేష్, మేడ్చల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ జ్ఞానేశ్వర్, ఎస్సీఏడీఏ సూపరింటెండింగ్ ఇంజినీర్ చక్రవర్తి, డివిజనల్ ఇంజినీర్ శ్రీనివాస్, జీడిమెట్ల, షాపూర్‌నగర్ ఏడీఈలతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. స్మార్ట్ మీటర్లతో వినియోగదారులకు బిల్లులపై స్పష్టత, విద్యుత్ వినియోగంపై అవగాహన, పొదుపునకు అవకాశం కల్పించడంతోపాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో విద్యుత్ పంపిణీ వ్యవస్థను మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దడమే సంస్థ లక్ష్యంగా ముందుకు సాగుతోంది."

ప్రజా సమస్యపై రవి యాదవ్ ప్రశ్నాస్త్రం.. కదిలిన అధికార యంత్రాంగం!

బాపు నగర్‌లో ఎట్టకేలకు ప్రారంభమైన సీసీ రోడ్డు నిర్మాణ పనులు.........

శేరిలింగంపల్లి, నిలువుటద్దం ప్రతినిధి: ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తేనే అధికార యంత్రాంగం కదులుతుందనే దానికి బాపు నగర్‌లో ప్రారంభమైన సీసీ రోడ్డు నిర్మాణ పనులే నిదర్శనం. నెలల తరబడి పెండింగ్‌లో ఉన్న రోడ్డు సమస్యపై బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మరబోయిన రవి యాదవ్ గళమెత్తడంతో ఎట్టకేలకు అధికారులు స్పందించి నిర్మాణ పనులు ప్రారంభించారు. శేరిలింగంపల్లి పరిధిలోని బాపు నగర్‌లో పోచమ్మ ఆలయం నుంచి ఇంటి నంబర్ 7-79/+/1 వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి గత జూలై 2026లో శంకుస్థాపన చేశారు. అయితే, శంకుస్థాపన జరిగి నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభం కాకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రహదారి సమస్యతో ప్రజలు పడుతున్న అవస్థలపై సంబంధిత అధికారులు దృష్టి సారించకపోవడంతో స్థానికుల్లో అసంతృప్తి నెలకొంది. ఈ సమస్యను గుర్తించిన మరబోయిన రవి యాదవ్ ప్రజల తరఫున అధికార యంత్రాంగాన్ని, స్థానిక ఎమ్మెల్యేను ప్రశ్నిస్తూ రోడ్డు నిర్మాణ పనుల్లో జాప్యంపై నిలదీశారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే ఎట్టకేలకు సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో బాపు నగర్ స్థానికుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ప్రజా సమస్యలపై నాయకులు నిరంతరం స్పందిస్తూ, అధికారుల దృష్టికి తీసుకెళ్తే సమస్యల పరిష్కారానికి మార్గం సుగమమవుతుందని ఈ పరిణామం మరోసారి చాటిచెప్పింది. అయితే, పనులు ప్రారంభించడంతోనే బాధ్యత పూర్తయినట్లు కాదని, రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని రవి యాదవ్ కోరుతున్నారు. నిర్మాణ పనులను వేగవంతం చేసి, వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను కోరారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం స్పందిస్తూ, వారి పక్షాన నిలబడి అధికారులను ప్రశ్నించడం, సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాడటమే తన లక్ష్యమని రవి యాదవ్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తాం... పరిష్కారం లభించే వరకు ప్రజల పక్షాన నిలబడతాం.

జనసేన ఎన్నికల సమరానికి సన్నద్ధం కావాలి

తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మేడ్చల్--మల్కాజిగిరి

మున్సిపల్ ఎన్నికలపై జనసేన నాయకుల అత్యవసర సమావేశం........

కూకట్‌పల్లి నిలువుటద్దం ప్రతినిధి: కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం సాయంత్రం తెలంగాణ రాష్ట్ర జనసేన నాయకులు, రాష్ట్ర జాయినింగ్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రానున్న ఎన్నికల్లో పార్టీ నాయకులు, వీర మహిళలు, జనసైనికులు అనుసరించాల్సిన కార్యాచరణపై చర్చించారు. పొరుగు రాష్ట్రంలో జరుగుతున్న మున్సిపల్, స్థానిక సంస్థలు, గ్రామ సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు, జనసైనికులు తమకు ఉన్న పరిచయాలు, బంధుమిత్రుల సహకారంతో కూటమి అభ్యర్థులకు అండగా నిలవాలని సమావేశంలో పిలుపునిచ్చారు. ఆయా ప్రాంతాల్లో కూటమి అభ్యర్థులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తూ ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు కావాలని సూచించారు. రానున్న జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మేడ్చల్--మల్కాజిగిరి మున్సిపల్ ఎన్నికలకు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. ఈ అత్యవసర సమావేశానికి జంట నగరాలకు చెందిన జనసేన నాయకులు, వీర మహిళలు, జనసైనికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. రానున్న ఎన్నికల్లో పార్టీ అనుసరించాల్సిన వ్యూహాలు, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. జంట నగరాల పరిధిలోని మూడు కార్పొరేషన్లలో పోటీ చేయాలనుకుంటున్న ఆశావహులు తమ పేర్లను నాయకత్వానికి అందించినట్లు తెలిపారు. ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ నాయకత్వంలో పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేస్తూ, రానున్న ఎన్నికలకు సమన్వయంతో ముందుకు సాగాలని సమావేశంలో పాల్గొన్న నాయకులు, వీర మహిళలు, జనసైనికులు తమ మద్దతు తెలిపారు. మోతీనగర్ డివిజన్ -- 256వ వార్డు, కూకట్‌పల్లి జోన్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, హైదరాబాద్. చివరి స్థానిక వివరాలను తొలగించండి పునరావృత ఎన్నికల అంశాలను కుదించండి ఉపశీర్షికను మరింత సంక్షిప్తం చేయండి